# వికసిత భారత్ కోసం మరోసారి నరేంద్ర మోడీని గెలిపిద్దాం

## బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ




మక్తల్ ఏప్రిల్ 07 వాయిస్ టుడే ప్రతినిధి: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని వెంటాడుతూనే ఉంటామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డికె అరుణ అన్నారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం మక్తల్ పట్టణంలోని వట్టం రవి క కన్వెన్షన్ హాల్లో మక్తల్ మాజీ ఎంపీపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అధ్యక్షత నిర్వహించిన మక్తల్ పట్టణ, మక్తల్ మండల బూత్ స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లడిగే హక్కే లేదన్నారు . పార్టీ కార్యకర్తలంతా కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిగా తన గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు చేపట్టాల్సిన ప్రచార వ్యూహాలపై ఆమె దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో అరు గ్యారెంటీలతో మోసం చేశారని ఇప్పుడు మళ్ళీ దేశం కోసం అయిదు గ్యారంటీలు అంటూ మోసం చేయడానికి వచ్చారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. .మాట్లాడితే పాలమూరుకు జాతీయ హెూదా అని అంటున్నారు.. కదా పాలమూరుకు సర్వే జీఓ తెచ్చి పురుడు పోసిందే అరుణమ్మ అని తెలిసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నీవు పాలమూరు ప్రజల సంక్షేమమే కోరుకుంటే.. పాలమూరు పాత డిపిఆర్ కు అనుమతులు ఇప్పించు జాతీయ హెూదాపై నేనే కేంద్రంతో మాట్లాడుతా.. దమ్ముందా..? సమాధానం చెప్పాలని డికె. అరుణ డిమాండ్ చేశారు. ఓడినా, గెలిచినా నేను పాలమూరు ప్రజలతోనే ఉన్నాను. కానీ ఇప్పుడొస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎప్పుడైనా మీ దగ్గరకు వచ్చాడా అని ఆమె ప్రశ్నించారు.

దేశం, కోసం దేశ భవిష్యత్ కోసం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మోదీని మనమంతా ఆశీరవదించాలన్నారు. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలి ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశం సర్వతో ముఖంభివృద్ధి సాధించాలంటే మోదీ గెలవాల్సిందే అన్నారు. భూత్పూర్ మాజీ సర్పంచ్ కుర్వ హన్మంతు, మత్స్య సంఘం అధ్యక్షుడు ఆనంద్ శేఖర్, చందాపూర్ రాములు ఆధ్వర్యంలో పలువురు కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, నియోజకవర్గం కన్వీనర్ కర్ని స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్ ,,వైస్ చైర్పర్సన్ అఖిల రాజశేఖర్ రెడ్డి జిల్లా నాయకులు ఎం. భాస్కర్, కే. సోమశేఖర్ గౌడ్ ,బాల్చేడ్ మల్లికార్జున్, జి. బలరాం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బి. రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్,ప్రసన్న బలరాం రెడ్డి, ఈసరి కౌసల్య నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణానికి విగ్రహాల అందజేత

### దాదాపు లక్ష రూపాయలతో పంచలోహ విగ్రహాల విరాళం

మక్తల్ ఏప్రిల్ 7 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణంలోని చక్కెర ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కళ్యాణం కోసం పంచలోహ విగ్రహాలను పట్టణానికి చెందిన మామిళ్ల సుజాత టీచర్ , ఆశన్న దంపతులు అందజేశారు. దాదాపు లక్ష రూపాయల ఖర్చుతో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామిల పంచలోహ విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయానికి అందజేశారు. అర్చకులు విద్వాన్ రాఘవేంద్రాచార్య, వంశీకృష్ణ జోషి, శేషగిరి ఆధ్వర్యంలో విగ్రహాలకు సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. ఆ తర్వాత ప్రాయశ్చిత్త హెూమం, మంగళ హారతి, ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే కళ్యాణం కోసం సీతారాముల విగ్రహాలను అడిగిన వెంటనే చేయించి, ఆలయానికి అందించిన మామిళ్ల సుజాత టీచర్ ఆశన్న, కుటుంబ సభ్యులు సుధీర్ కుమార్, పృథ్వీరాజ్, భారత్ రఘు లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథ్, సభ్యులు శ్రీనివాస్, రాకేశ్, వీరేశ్, హీరాలాల్, భట్టి మహదేవ్, అంజన్ ప్రసాద్, శ్రీధర్ కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్థలంలో అక్రమ ఇళ్లను నిర్మాణాలు తొలగింపు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 7: మహబూబ్ నగర్ పట్టణంలో ఉన్న అక్షర కాలనీలో బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన ఓ అధికారి, మరికొందరు . నిర్మాణాలు తొలగించాలని రెవెన్యూ అధికారులు పదేపదే ఆదేశించినా పట్టించుకోని అధికారి మరికొందరు, ఆక్రమణదారులు.చివరకు ఆదివారం పోలీస్ ఫోర్స్ సహకారంతో జెసిబితో ఆ నిర్మాణాలను తొలగించిన రెవెన్యూ అధికారులు.

## కేసీఆర్‌కు మొఖం చెల్లకనే అసెంబ్లీకి రాలేదు

### కాంగ్రెస్ ముమ్మాటికీ రైతు ప్రభుత్వమే

### లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం జైలుకు తప్పదు

### రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



సూర్యాపేట, ఏప్రిల్ 7(వాయిస్ టుడే ప్రతినిధి ప్రతినిధి) రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖం చల్లకనే అసెంబ్లీకి రాలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు ఆదివారం సూర్యాపేట రూరల్ పరిధిలో హెూటల్లో మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుల పేరుతో రైతులను మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు కాంగ్రెస్ ముమ్మాటికి రైతుల పక్షపాతమేనని, రైతులకు నష్టపరిహారంతో పాటు ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో 14 కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కు ఒక్క స్థానంలో కూడా గెలవదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కట్టలేదని , రేషన్ కార్డ్ ఇవ్వలేదని , ఆరువేల స్కూళ్ళు మూతపడ్డాయని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగాల తో డీఎస్సి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. ఎండిపోయిన పంటల లెక్కలు తీసి రైతులకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన పాపల వల్లనే కరువు వచ్చిందన్నారు. భద్రాద్రి రాముల వారి పాదాల సాక్షిగా జూన్ 4 నుండి ఒక్కో నియోజక వర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నామన్నారు. రూ.50వేల కోట్లతో మూసి ప్రక్షాలన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. కేసిఆర్ దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులకు నిధులు ఎందుకు ఇవ్వలేదని, పాలమూరు, డిండి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రూ.3,300 కోట్లతో ఎస్ఎల్బిసి సొరంగం, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కోసం కేటాయించామన్నారు.

## పి.ఎం.పి, అర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ అధ్వర్యంలో ఇఫ్తార్



తూప్రాన్, ఎప్రిల్, 7 వాయిస్ టుడే ప్రతినిధి :- పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఆదివారం సాయంత్రం తూప్రాన్ పట్టణంలోని కిందివాడకట్ట్ జామియా మసీదు లో అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అఫ్సర్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారీగా ముస్లిం మైనార్టీ సోదరులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు, గరిగే నర్సింగ్ రావు, నాయకులు పొడలపల్లి రమేష్, మామిండ్ల అనిల్ ముదిరాజు, కిష్టాపురం బి.రవి ముదిరాజు, తాటి విశ్వం మహేష్ యాదవ్, మురళి గౌడ్, ముస్లిం మైనార్టీ సోదరులు మహమ్మద్ అహమ్మద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా

### కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్7) ఆదివారం భద్రాచలం మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నటువంటి కోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచల పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నటువంటి ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజల మన్నులను పొందాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల మనిషి మాజీ, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ని ఆర్థిక మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేంద్రం నుంచి కూడా అభివృద్ధిని తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని సర్వనా సుందరంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలకు వివరించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,అన్నెం రామిరెడ్డి,, తుమ్మల రాణి, తదితరులు పాల్గొన్నారు.

# వండర్ కిడ్ యమా యువరాజ్

**జాతీయ పతాకాలను చూసి దేశాల పేర్లు, వాటి రాజధానుల పేర్లు చెప్పిన సూర్యాపేట చిచ్చరపిడుగు**

సూర్యాపేట, ఏప్రిల్ 7(వాయిస్ టుడే ప్రతినిధి) పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అంటారు, కొందరు చిన్నారులు అంతే. చిన్ననాటి నుంచే తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తుంటారు. ఇతరులను ఆకట్టుకుంటారు. అపారమైన జ్ఞాపకశక్తిని కలిగి ఉంటారు. తమ మేధాశక్తి తో అబ్బురపరిచే విన్యాసాలు చేస్తుంటారు. విజ్ఞాన శాస్త్రంలో అడుగిడుతూ తమ చిన్నారి మెదళ్లకు పదును పెడుతూ అవార్డులు పొందుతుంటారు. అలాంటి కోవలోకే చెందుతాడు సూర్యాపేటకు చెందిన యమా యువరాజ్. ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారి యువరాజ్ చెపుతున్న సమాధానాలను చూసి అక్కడికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశ్చర్యానికి లోనయ్యారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు కూడా ఎలాంటి బెరుకు, భయానికి లోనవకుండా ప్రశ్న విన్న వెంటనే సమాధానాలు బాల మేధావి బుర్రలో నుంచి బుల్లెట్ల లాగా దూసుకు రావడంతో సంభ్రమాశ్చర్యాలతో పాటు పాటు హర్షద్వానాలు, కరతాల ధ్వనులు మిన్నంటాయి. సూర్యాపేట లోని ప్రముఖ విద్యా సంస్థ ఎమ్మెస్సార్ కిడ్స్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న యమ యువరాజ్ ప్రముఖ వ్యాపారవేత్త, సుమన్ మెడికల్ షాప్ యజమాని యమా ప్రభాకర్ పుష్పలత ల మనుమడు, యమా ప్రమోద్ దీప్తిల చిన్న కుమారుడు.




ఎనిమిది సంవత్సరాల వయసులోనే తన తోటి విద్యార్థులను ఉపాధ్యాయులను 'యమహా' అనిపించేలా ఎమ్మెస్సార్ సెంట్రల్ పాఠశాలలో నిర్వహించిన ఈవెంట్ లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు, తనకు విద్య నేర్పిన గురువుల ఆశీస్సులు పొందాడు, తన కన్నవారి ఆశలు ఆశయాలకు సజీవరూపంగా మారి ప్రత్యక్ష విజేతగా నిలిచి గెలిచాడు. అజాతశత్రువుగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మానవత్వం గల వ్యక్తిగా సూర్యాపేటలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన తన తాత యమ ప్రభాకర్, నాయనమ్మ పుష్పలత, తాతయ్య, అమ్మమ్మ చకిలీల నాగరాజు, అలివేణి లతో పాటు తన కన్న తల్లిదండ్రులు యమ ప్రమోద్, దీప్తి లు కన్న కలలను నిజం చేస్తూ చిన్న వయసులోనే తన మేధాతనాన్ని నిరూపించుకున్నారు.



## చెక్కుచెదరని రంగుల బ్రిడ్జి

కోదాడ/నడిగూడెం, ఏప్రిల్ 7(వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం , కాగిత రామచంద్రాపురం వద్ద రెండు ఎడమ ప్రధాన కాలువ కట్టల మధ్యలో, 65 సంవత్సరాల క్రితంనిర్మించిన రంగుల బ్రిడ్జి, నేటికీ చెక్కుచెదరలేదు. నాటి పనితీరుకు ప్రస్తుత ఇంజనీర్లకు ఆశ్చర్యం కలిగించే విధంగా నిర్మించారు. బ్రిడ్జి నిర్మాణంలో సాగర్ ఎడమ కాలువ నీరు ఒకవైపు , వాహనాలు వెళ్లేందుకు ఒకవైపు, వరద నీరు వెళ్లేందుకు డ్రైనేజీ అప్పట్లో నిర్మించి, ఇంజనీర్లు ఆనాడే ప్రతిభ కనబరిచి శభాష్ అనిపించుకున్నారు. నిర్మాణం సమయంలో నిపుణులు చేపట్టిన పనులు ఇప్పటికీ అంతుబట్టని టెక్నాలజీగా మారి చూపరులను ఆకట్టుకుంటుంది. ఖమ్మం జిల్లా రిజర్వాయర్‌కు దగ్గరలో ఉండటం వలన, ఖమ్మం సూర్యాపేట జిల్లాల ప్రజలకు, పర్యాటక కేంద్రంగా మారింది. వేసవిలో యువకులు ,విద్యార్థులు, ఈతలు కొట్టి శ్వేద తీర్చుకోవడం పరిపాటిగా మారింది. గతంలో నిర్మించిన బ్రిడ్జి పనులను నేటికీ యువ ఇంజనీర్లకు ఆశ్చర్యం కలిగిస్తూనే ఉన్నది. నేడు సూర్యాపేట జిల్లాలో రంగుల బ్రిడ్జిగా పిలవబడుతూ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుంది.



## రానున్న రెండు నెలలు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్7) ఆదివారం పాల్వంచ మండలంతో గూడెం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రిడ్ నుంచి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి శుద్ధి ప్రక్రియలోని దశలను పరిశీలించారు. వేసవి కాలం ప్రతీ ఇంటికి నల్లానీరు చేరేలా చర్యలు తీసుకోవా లన్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సర ఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే రెండు నెలలు చాలా కీలకమని నీటి సరఫరా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ఏ ఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుంచి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు బావులు, బోర్లు ద్వారా నీళ్లు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి చుట్టూ క్లోరినేషన్ చేయాలని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ ఇంజనీర్ లు , పాల్వంచ ఎమ్మార్వో, మరియు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కోదండరామ స్వామి దేవాలయానికి లక్ష విరాళం

కోదాడ/నడిగూడెం, ఏప్రిల్ 7(వాయిస్ టుడే ప్రతినిధి. ). నడిగూడెం లోని శ్రీ కోదండరామస్వామి దేవాలయ నిర్వహణకు బాలాజీ నగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర రామమూర్తి విజయలక్ష్మి దంపతులు ఆదివారం ఒక లక్ష వెయ్యి నూట పదహారు లు విరాళం అందించారు. వీరి తండ్రి కీసర బుచ్చయ్య తిరుపతమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది దేవాలయంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు విరాళాన్ని ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు బి. వెంకటరత్నం, చెన్నూరి బాబు ,కొండా వెంకన్న , జి.అప్పారావు, వి దయాకర్ , బి.మహేష్ లు దాతలను అభినందించారు.

## అడవి ప్రాంతంలో ఆరుగురు వేటగాళ్ళను పట్టుకున్న అడవి శాఖ అధికారులు

ఖమ్మం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు అడవి ప్రాంతాల్లో ఆరుగురు వేటగాళ్ళను పట్టుకున్న అటవీశాఖ అధికారులు. అటవీ జంతువులను వేటాడుతుండగా కాపుగాసి పట్టుకున్న అధికారులు. వారి వద్ద నుండి మారనాయుధాలు, కారు, అరు సెల్ ఫోన్లు స్వాధీనం, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించనున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ తెలిపారు.

